# ఆశ్రమవాసిని

-పద్మావతీ గంగాధర్



చీకటి రోజులు.

యూనివర్సిటీలో మీటింగు అవ టప్ప టికి చాలా టైమయింది.

బయిటకు వచ్చా. సుజన కన్పిం లేదు.

బస్సు స్టాపులో నన్ను చూ గానే "హమ్మయ్య బ్రతికిపోయాను" అంది జన.

"ఏమిటి? ఏమి జరిగింది? సుజనా"

"ఏమీలేదు ప్రసాద్. మా ఇంట రకూ వస్తావూ?"

"ఏం? భయమా?"

"భయమే. నీవంటే కాదులే."

"ఓ అలాగా? ఎంత నమ్మకం."

"నీవు మంచివాడవని నాకు తెలు ."

"ముందుకాళ్ళకు బంధాలేస్తున్నావ్ ఎంత తెలివిగలదానవు సుజనా. గులాబీలకు ళ్ళు, నీ అందానికి తెలివితేటలూ కాపలాగా ట్టాడు భగవంతుడు."

"ఆ గులాబీనికూడ తుంచి నలి పార వేయగల ప్రబుద్ధులు ఉన్నారుగా ప్రసా ద్."

"నీవలా ఎందుకనుకోవాలి సుజనా వాటిని దగ్గరకు తీసి, లాలించి, ఆనందాన్ని అనుభ వించారని ఎందుకనుకోగూడదు?"

"పాపం."

"గులాబీని గురించి జాలిపడుత న్నావా? అది పొరపాటంటాను. తుమ్మెద దాని అను భవించకపోతే ఆ పువ్వు జన్మకు పరి క్వతా, సార్ధకతాలేవేమో? అయినా ఆ పువ్వు ంటి అనుభూతిని పొందిందో నీకెలా తెలు ?"

"భలేగా మాట్లాడుతావ్ ప్రసాద్ నీతో మాట్లాడుతూంటే టైమే తెలియదు."

"నీవూ భలేగా నవ్వుతావు సు నా. నీ నవ్వునూ, అందాన్నీ చూస్తూ ప్రప చాన్నే మర్చిపోవచ్చు."

"మొత్తానికి గురువుకు తగ్గ శి ్యుడవని పించుకున్నావ్."

"నీవు మాత్రం ఏం తక్కువ న్నావ్. గురువుకుతగ్గ శిష్యురాలవనిపించుకోలే దా?"

* * *

అలా ఒకరికొకరం అంట ండా, మాట్లాడుకుంటుండేవాళ్ళం. మా రకూ ప్రొఫెసర్ అంటే చాలా యిష్టం. అ నపై యోగముకూడ వాలనిచ్చేవాళ్ళంగాదు. ఆయన ఉపన్యాసం వింటూంటే టైమే తె యదు. ఎవరి క్లాసయినా ఎగ్గొట్టేవాళ్ళంగాని, ఆయన క్లాసుకు మట్టుకు అందరం అటెండ అయ్యే వాళ్ళం. మా వ్యక్తిగత విషయాలుకూ ఆయనతో చెప్పి సలహాలు పొందేవాళ్ళం. ఆయన ప్రొఫెసరు అయినా, వయస్సులో ఆయనకూ, మాకూ యిరవై సంవత్సరాలకుపైగా తేడా వున్నా, మాతో కల్పిమెల్సి ఉండేవారు. ఒక విద్యార్థిలాగానే ఉంటూ ఉండేవారు. ఆయన అంత మంచివారు.

మేము ఇద్దరం ఒకే గురువుకు, పూజారులవ్వటంవల్ల, తరచుగా కల్సుకుంటుండేవాళ్లం. ఆయనంటే సుజనకు ఎంత అభిమానమో చెప్పనలవిగాదు.

* * *

సుజనను గురించి, నా మనస్సులో ఎన్నో ఆలోచనలూ, ఎన్నో కోరికలూ మెదలుతూండేవి. అనేక రకాలుగా వాటిని అణచివేస్తూండే వాణ్ని. నా చిన్నతనంలో బజారు వెళుతూ ఒకసారి ఒక షాపులో బొమ్మను చూసాను. ఎంతో బాగుంది. దాన్ని చూడటానికి రోజుకొక్కసారయినా ఆ షాపువద్దకు వెళ్ళేవాడ్ని. ప్రతిసారీ, దాన్ని ఎవరూ కొనకూడదు అది అలాగేఅక్కడేఉండాలనుకూంటూండేవాణ్ని. నాకు కొనే స్తోమతులేదని, అలా అనుకుంటుండటం పొరపాటనీ, అది ఎక్కడుండాలో అక్కడే వుంటే, దానికీ, ఆ యింటికీ అందమనీ, మరోక్షణంలోనే అనుకుని, నా స్వార్ధా

నికి నేనే సిగ్గుపడేవాణ్ణి. కానీ మళ్ళీ మ నాడు మామూలే.

అలాగే సుజనను గురించికూడ అ కుంటూ ఉండేవాణ్ణి. ఆమెను నేను పొం లేనని తెల్సు. ఆమె అలాగే ఎవరి సొ కాకూడదనీ, ఆమె అందాన్ని ఆరాధిస్తు జీవితం గడపగల్గితే ఎంత బాగుంటుందో న కుంటుండేవాణ్ణి. మరల వెంటనే, అ ఆలోచించటం రాక్షసత్వమనీ, ఆమె అం చందాలు వడిలిపోకముందే, ఆమె భర్తత అనురాగ ఆనంద డోలికలలో హాయిగా జీవ యాత్ర సాగించాలని కోరుకుంటుండేవాణ్ణి ఆమె అభిరుచులకు అనుగుణ్యమైన భ దొరికితే, వాళ్ళ దాంపత్యం, మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంటుందని, ఊహించుకు యీర్ష్యపడేవాణ్ణికూడాను.

* * *

సుజనను చూడగానే, ఆమె పొందున కోరని మగవాడుండడు. అలాంటిది ఆమె అందం. ఆమె పరిచయంకోసం తహ తహ లాడి, చివరకు చేతగాక, ఆమెపై రకరకాల పుకార్లు పుట్టించిన వాళ్ళెంతోమంది. ఒక్కసారి ఆమెతో పరిచయమయితే, అలాంటి ఉద్దేశ్యాలు వాళ్ళలో మరుగుపడటం అలా వుంచి, ఆమె ఎంత స్నేహపాత్రురాలో, ఎంత తెలివితేటలుగలదో, ఎలాంటి అభిరుచులు గల్గినదో, ఎంత మంచిదో అర్థం చేసుకోగలరు. కాని అలాంటి అవకాశం నాకు తప్ప మరెవరికీ కలుగలేదేమో! ఆమె మనస్సులో నన్ను గురించి ఎలాంటి ఆలోచన లున్నవో నాకు తెలియదు. నేను మాత్రం, ఆమెపైనున్న కోరికలను చంపుకుని, ఆమె అందానికీ, తెలివితేటలకూ, మంచితనానికీ ఆశ్చర్యపోతూండేవాడ్ని. స్నేహితులుగా మెలుగుతూండేవాళ్ళం. ఎన్నో విషయాలను చర్చించుకుంటుండేవాళ్ళం. అవే తియ్యని రోజులు. అందుకే స్నేహం తియ్యనిదంటారు.

* * *

ఒకరోజున....

"స్త్రీ వివాహమాడకుండా ఒంటరిగా బ్రతక లేదా? బ్రతక కూడదా?'' చాల సీరియస్‌గా, సడన్‌గా అడిగింది సుజన.

"బ్రతకవచ్చు కాని నా ఉద్దేశ్యంలో ఒకరి కొకరు తోడుండాలి. మంచీ, చెడూ పంచుకునే భాగస్వామి అవసరం" అన్నాను.

"అలా అయితే అతడు భర్తే అవ్వాలని ఎక్కడుంది. స్నేహితుడవ్వ గూడదా!"

"లోకం అలా అనుకోదుగా!"

"లోకం.... లోకం....నాకు అర్థంగాదు నీవూ నేనూ, అంటే ఒక స్త్రీ పురుషుడూ, కలిసి కాఫీకెళ్ళినా, మాట్లాడుకున్నా తప్పు, లోకం ఆడిపోసుకుంటుంది. అదే ఒక అన్నా చెల్లెలూ అయితేనో! అదే యిద్దరు మగ వాళ్లుగాని,యిద్దరు ఆడవాళ్ళుగానీ అయితేనో! ఏమిటో....ఒక్కొక్కసారి ఒక్కొక్క న్యాయం. స్వార్థాన్ని బట్టి న్యాయాన్యాయాలూ మంచీ చెడులూ నిర్ణయమవుతాయనుకుంటాను. ఎటుపడితే అటు తిరుగుతుంది యీ లోకపు నాలుక."

"మనం సమాజంలో ఉన్నప్పుడూ,సామాజికంగా, సమాజ దృక్పథంలోనే, చూడాలి.. ఆలోచించాలి....నడుచుకోవాలి...."

"అంటే....పురుషునికీ, స్త్రీకి, మధ్య శారీ


For EASE OF MOVEMENTS
QUALITY &
DURABILITY

ROYAL
LUXURY
DELUXE FINE
TIP - TOP

Use Always

BOBBY
COOLEX
VENUS
PYLOT

MK
BANIANS

Tel : " RAJA "

Phones { Office : 338
Resi. : 493

MANIKYAM KNITTINGS
BHIMAVARAM ROAD, PALAKOL, W. G. Dt.,

రక సంబంధం తప్ప స్నేహ బంధం ఉండదంటావ్. వుండగూడదంటావ్. అది అసాధ్యమంటావ్ అంతేనా"

"అవును కొంతవరకు నిజమే" అన్నాను.

ఏవో ఆలోచనలలో పడింది సుజన. కొంతసేపు తరువాత "తగిన అభిరుచులు గల వ్యక్తి భర్తగా దొరుకుతాడని నమ్మకమేమిటి ప్రసాద్? తెలిసీ పెనం నుండి పొయ్యిలోకి ఎందుకు దూకాలి?"

"నీ అనుమానంకూడ నిజమైందే సుజనా. అన్ని రకాలుగా. పూర్తిగా నీ అభిరుచులకు తగిన వ్యక్తే నీకు దొరుకుతాడనీ, దొరకడనీ, నీవైవాహిక జీవితాన్ని మొదలెడితే, అంతవరకు మిగిలేవి విరాళ విప్ర్యహాలే. జీవితం అంటేనే రాజీపడటం. అనేక రకాలుగా రాజీపడక పోతే, అది నరక ప్రాయమే అవుతుంది."

"ఏమిటో ప్రసాద్ అంతా అయోమయంగా ఉంది. అమ్మగోల ఎక్కువయ్యింది. సంసారం....పిల్లలూ .... ఏమిటో . . నాకు యిష్టముండదు ప్రసాద్."

"సన్యాసినిగా ఉండి పోతావా?"

"నా మనానికి నన్ను వదిలేస్తే ..తప్పకుండా. ఎంతగానో చదువుకోవాలని, ఏదో సాధించాలనీ నాహృదయం ఎప్పుడూ ఆరాట పడుతూంటుంది. ఏదైనా పనిలో నిమగ్నమై ఉన్నప్పుడూ చదువుతున్నప్పుడు నన్ను నేనే మర్చిపోతాను. సంసారపు యిరుసులో యిరుక్కుపోయి, యాసురోమంటూ, జీవితాన్ని గడపటం అంటేనే....ఆ తలంపు వస్తేనే, కంపించి పోతాను."

"అది అంతా పుస్తకాల్లో సుజనా యిది జీవితం. నేల విడచి సాము చేయలేం. నీవు ఆశ్రమవాసినివిగాదు. కాగూడదు... ఆ అందం అడవికాచిన వెన్నెల కాకూడదు సుజనా." అన్నాను ఆవేశంగా.

"అయితే నేనొక్కటడగనా?"

"అడుగు సుజనా!"

"నీవే ఎందుకు చేసుకోగూడదు?"

"నేనా?" ఒక్క క్షణం ఆశ్చర్యపోయి ఏమి చెప్పాలో తెలియక ఫక్కున నవ్వాను.

"ఏం! భయపడుతున్నావా ప్రసాద్?" చిలిపిగా నవ్వుతూ ఎదురు ప్రశ్న వేసింది.

"నీలాంటి అందమైన ఆడపిల్లను ప్రక్కన పెట్టుకుని నీవనుకుంటూ ఉన్నట్టుగా .... అంటుకోకుండా ముట్టుకోకుండా వుండాలంటే, ఏ ఆశ్రమవాసికీ సాధ్యంగాదు. విశ్వామిత్రుడివల్లేగాలేదు. మరి నాలాంటి...."

"నీకలాంటి శ్రమేమీ అక్కర్లేదు ప్రసాద్ చేసుకుంటే ప్రొఫెసరునే చేసుకుంటాను" టక్కున అన్నది.

నవ్వుతూ అందో, సీరియస్‌గా అందో ఒక్క క్షణం నాకు అర్థం కాలేదు. తల తిరిగినంత పనయ్యింది....

"ప్రొఫెసరునా! పెళ్ళయ్యిందీ .... పిల్లలూవయస్సులో...."తడబడుతూ అన్నా.

"అయితే ఏం! ఎందుకు చేసుకోకూడదు? నాకు కావల్సింది ఆయన స్నేహం. నా మంచీ చెడూ చూస్తూ నాకు తోడుగా వుండగల హృదయం ఆయనది. నేను కోరుకునే అభిరుచులు గల వ్యక్తి కూడాను .... నాకింకేమి కావాలి ప్రసాద్....ఆయనకు శారీరక సుఖాలివ్వడానికి భార్య వుండనే వున్నారుగా...."

"సరదాగా అంటున్నావో. సీరియస్‌గా అంటున్నావో....తెలిసంటున్నావో తెలియకంటున్నావో నాకు అంతా అయోమయంగా వుంది. అదెలా సాధ్యం సుజనా!..."

"ఏం ప్రసాద్ తప్పేముంది! ఎందుకు సాధ్యంగాదు. నేనే స్వయంగా వెళ్ళి అక్కా, నేనుకుంచెలా స్త్రీకి పురుషుడు కావాలంటున్నది నా చుట్టూరా వున్న లోకం. పెళ్ళీ సంసారం నాకు యిష్టం లేదు. ఆ వలయంలో నేను యిమడలేను. నాకు మీ యింట్లో కాస్త చోటివ్వు అక్కా. నేను కోరేది....నా మంచీ, చెడూ చూస్తూ, నన్నర్థం చేసుకుని నా అభిరుచులకు అనుకూలమైన స్నేహశీలిని. లోకం దృష్టిలో అతడు నా భర్త. నా దృష్టిలో ఒక ప్రాణస్నేహితుడు....నీ సంసారసుఖాలకూ, నీ ప్రశాంత కుటుంబ జీవితానికీ నేను ఏ విధంగానూ అడ్డురానక్కా. స్వార్థంగా నేనేమీ ఆశించను. అని మనసు విప్పి చెప్పుతా....నిష్కల్మషంగా చెబుతా" అంటూ ఆవేశంగా చెప్పుకుపోతున్న సుజనకు ఏమి చెప్పాలో నాకు పాలుపోలేదు. మామూలుగానే నవ్వి ఊరుకున్నానప్పుడు.

ప్రతి హృదయం ఒక ఆలోచనల పుట్ట. ఎవరి ఆలోచనలు వాళ్ళవి. ఏపుట్టలో ఏపాము వుందో తెలుసుకోవటం యెంత కష్టమో, యెవరి హృదయాలలో యెలాంటి ఆశలూ, ఆలోచనలూ వున్నవో తెల్సుకోటం కూడా అంతే కష్టం. అందమైన సుజనానుచూచిన ఎవ్వరూ, ఆ అందం వెనక ఒక 'ఆశ్రమవాసిని' హృదయముందని-చిరునవ్వులు వెదజల్లుతూ, ఎదుట మగవాడిని మత్తెక్కించగల సుజన మనస్సులో ఇలాంటి భావాలుంటాయనీ, సుజననెరిగిన వాళ్ళెవరూ ఊహించనుకూడ ఊహించలేరు.

మేమిద్దరం రోజుకొకసారి అయినా కల్సుకుంటూండే వాళ్ళం. మాటలతో, వాదనలతో, కాలం గడిచిపోతుండేది. ఇంతలో మా ప్రొఫెసరు డిపార్టుమెంటులో గొడవలతో కుటుంబంతో అమెరికా వెళ్ళారు. నాకూ వుద్యోగం వచ్చింది. తరువాతకొన్నాళ్ళకు సుజన అమెరికా వెళ్ళినట్టు తెలిసింది.

ఈమధ్య దాదాపు పదిసంవత్సరాలయింది కంపెనీ పనిమీద మద్రాసుకు వెళ్లాను. హోటలు లానులో కూర్చొని కాఫీ తాగుదామని, సాయంకాలం హోటల్‌రూంనుండి బయటకు వచ్చాను. వరండాలో సుజన కనిపించింది. ఒక్కక్షణం ఒకరినొకరం చూసుకున్నాం. ఆమె గుర్తించ లేదనిపించింది. నేనే "మీపేరు సుజనా కాదూ ..." అన్నాను కొంత అనుమానంగానే.

"మీపేరు ప్రసాద్‌గదూ" అని అడిగింది చిలిపిగా....ఆనాటి సుజన నామనస్సులో మెదిలింది. అవేకళ్ళు. అదే అందం, యెదుటి మనిషిని మత్తెక్కించగల అదే నవ్వు.

ఇద్దరం లానులో టేబుల్‌వద్ద యెదురెదురుగా కూర్చున్నాం. కాఫీకి ఆర్డరిచ్చాను. మనిషి ఏవో ఆలోచనలతో సతమతమవుతూ వుందనిపించింది. అంత సంతోషంగాకూడా కనిపించలేదు. నన్ను గురించీ నా వుద్యోగం గురించీ, కుటుంబం గురించీ, యాంత్రికంగా అడిగింది. నేనూ ఆమె వుద్యోగం గురించీ, ఏమి చేస్తున్నదీ అడిగాను. అమెరికానుంచి "నిన్ననే వచ్చా"నంది. ఆమె పెళ్ళిసంగతి అడగాలనుకుని అడగలేక పోయాను. మెడలో ఏమీలేవు.ముఖాన బొట్టుకూడాలేదు. అంతా ఆదేశపు ప్రభావమేమో ననుకున్నా.

ఆమె తలొంచుకునేకూర్చునున్నది.కొంతసేపు ఇద్దరిమధ్యా నిశ్శబ్దం.... నేనే ఏదో మాట్లాడించాలిగా అనుకొని "ప్రొఫెసరుగారు ....చనిపోయారు" అన్నాను అదొకరకంగా.

"తెలుసు. వారు....నాభర్త....అక్కను చూడాలని వచ్చాను" అంది నెమ్మదిగా.

నేను ఏమనుకుంటున్నానో, ఏమంటానో తెలుసుకోవాలనేమోతలెత్తి నావంకచూపింది.

కళ్లు ఎర్రగా వున్నాయి.

ఆమె కళ్ళల్లోకి చూస్తూ, 'నేను అర్థం చేసుకున్నాను నిన్ను' అన్నట్టు కళ్ళతోనే ఆమెకు చెప్పాను.

ఆమె కంటిలో నీటి బిందువులు.

అవి భర్తపోయాడని విషాద బిందువులో తనను మరొకడు అర్థంచేసుకో గలిగాడనే ఆనంద బాష్పాలో....ఏమో....నాకు అర్థం కాలేదు .... మరెప్పుడయినా కలుసుకుంటే దానికి సమాధానంకూడ ఆ "ఆశ్రమవాసి"నే చెప్పాలి. □